

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం సేవ్ ఎన్విరాన్మెంట్ మరియు పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని వాలీబాల్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో వివిధ రకాల క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలగడమే కాకుండా శారీర దృఢత్వంపెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 14 జనవరి 2023



# పల్లెల్లో సంక్రాంతి సందడి

- నేడు భోగభాగ్యాల భోగి
- రేపు మకర సంక్రాంతి...
- కమనీయ పండుగ కనుము
- గ్రామాల్లో మొదలైన పండుగ సందడి.
- పతంగులు,పిండి వంటలతో బిజీబిజీ.



నవతెలంగాణ- తిమ్మాజిపేట / నర్వ

తిమ్మాజిపేట, నర్వ మండల పరిధిలోని లంకాల, కొత్తపల్లి, బెక్కర్ పల్లి తదితర గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి.కబడ్డీ,200 మీటర్స్ రన్నింగ్,సందెపురాళ్లు, బండలాగుడు,క్రికెట్‌తో పాటు ముగ్గుల పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. తెలుగు వారికి అత్యంత ప్రీతి పవిత్రమైన పండగ సంక్రాంతి ఈ పండగకు రైతన్న ఇంట్లో నవధాన్యాలు సిరులతో కళకళ



లాడుతాయి...కానీ పండుగ చేసుకునేందుకు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటూ ఉండడంతో సగం మంది పెదలు, రైతన్నలు సంక్రాంతిని చేసుకునే వారు పెరుగు తున్న నిత్యావసర వస్తువుల ధరలు వెరసి సంక్రాంతి పండుగకు అంతా బ్రాంతి గానే మారింది. సంక్రాంతి పండగ భోగభాగ్యాలు అందించేది కావడంతో పండగలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ఈ సంక్రాంతి పండుగను భోగి, మకర సంక్రాంతి, కనుమల పేరిట మూడురోజుల ఈ పండుగను జరుపుకుంటారు. దినాల్లో మహిళలు తమ ఇళ్ళల్లో రంగులు ముగ్గులతో,గొబ్బిళ్ళతో ఆకర్షణీయంగా అలంకరిం చుకుంటారు. గ్రామీణ వాతావరణంలో ఆవుపేడతో గొబ్బిళ్లను తయారుచేసి పిండి గోమ్మలు తంగేడు పూలతో అలంకరించి వాకిళ్ళ ముందు నవధాన్యాలతో పూజిస్తారు. ఈ నెల 14న బోగితో ప్రారంభమై 15న మకరసంక్రాంతి, 16న కనుమ పండుగతో ముగుస్తున్నంది. సంక్రాంతి పండుగకు హరిదాసులు గంగిరెద్దుల వారు కుటుంబ యజమానులను సంతప్తిపరచి వారిచ్చే దానాలతో సంతప్తి చెందుతారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలకు ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు చేరుకోవటంతో పండుగ వాతావరణం నెలకొంది.

**ఈ పండగ చలికాలంలో వస్తుంది. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. పుష్య మాసాలలో వచ్చే పండుగ సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశిలోకి చేరడాన్ని సంక్రాంతి అని సంక్రమణ అని పిలుస్తుంటారు. ఈ దినాల్లో మహిళలు తమ ఇళ్ళల్లో రంగులు ముగ్గులతో, గొబ్బిళ్ళతో ఆకర్షణీయంగా అలంకరించుకుంటారు.**

**మొదటిరోజు భోగి :** ఇంటిముందు ముగ్గులు వేస్తారు.ముగ్గుమధ్యలో 'గొబ్బెమ్మ'లను ఉంచుతారు. వీధుల్లో 'భోగిమంటలు' వేస్తారు.అప్పటి నుంచే ఇంతకంటే మరింత వేడితో ఉత్తరాయణ సూర్యుడు రాబోతున్నాడని భోగిమంట సంకేతం. దక్షణాయనంలో నిద్రబద్ధకంతో సహా దగ్ధం చేయాలనే సంకేతంతో చీకటితోనే భోగిమంటలు వేస్తారు.ఇంట్లో ఉండే పాత వస్తువులాంటివి భోగిమంటలో వేసి తగలబెడుతారు.

**రెండోరోజు సంక్రాంతి :** అన్ని పండుగలు తిథి ప్రకారం తేదీ మార్పులతో వస్తూ ఉంటాయి. కానీ,సంక్రాంతి మాత్రం ప్రతియేడాది జనవరి 14 లేదా 15 తేదీల్లో రావటం గమనార్హ . మహారాష్ట్రీయులు, గుజరాతీలు మకర సంక్రాంతి అని,తమిళులు 'పొంగల్' అని పంజాబీలు 'లోరీ' అని అంటారు.

**మూడోరోజు కనుము :** కనుమనే పశువుల పండుగ అంటారు.తమ చేతికొచ్చిన పంటను తామే కాకుండా పశువులు,పక్షులు పాలుపంచుకోవాలని పిట్టల కోసం ధాన్యపు కంకులు ఇంటి గుమ్మాలకు కడతారు. గొబ్బెమ్మల పూజ, చిన్నపిల్లలు గాలిపటాలు ఎగురవేస్తుం డటం,గంగిరెద్దుల హడావుడి, హరిదాసుల రాక, బంతిపూల తోరణాలు, ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తాయి.

## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్ ఆవరణలో శుక్రవారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దేశం వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం అఖిలభారత ప్రజాతంత్ర సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలానికి చెందిన మహిళలు వివిధ రకాల రంగురంగుల ముగ్గులతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది జ్యోతి తదితరులు న్యాయ నిర్ణేత లుగా వివరించారు.ఈ సందర్భంగా ముగ్గులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు గున్నమ్మ, చంద్రకళ, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు పరుశరాములు, యూటీఎఫ్ నాయకురాలు పద్మ, సుజాత, నాయకులు కృష్ణయ్య విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాసే పత్రిక ' నవతెలంగాణ '



నవ తెలంగాణ -కొల్లాపూర్

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ అని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం చిన్నంబావి మండలం పెద్ద మారూరులో నవతెలంగాణ క్యాలెండర్ ను మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి పరిపూర్ణంతో కలిసి ఆయన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతె లంగాణ లో వస్తున్న వార్తలు యావత్ ప్రజల కష్టనష్టాలు కర్షక కార్మికుల జీవన స్థితిగతులపై వార్తలు రాస్తూ నిజాలను నిర్భయంగా ప్రజల్లోకి అందిస్తూ వస్తుం దన్నారు నేటి సమాజంలో ప్రజల చైతన్యం కోసం పని చేసే నవ తెలంగాణ లాంటి పత్రికలు నేడు ఎంతో అవసరం అన్నారు పత్రికను రాష్ట్రవ్యాప్తంగా ఆదరించాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు ఆవిష్కరణ అనంతరం నవ తెలంగాణ పాఠకులకు ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు సర్పంచులు ఉన్నారు.

## ' పేదలకు రేషన్ బియ్యం 12 కిలోలు ఇవ్వాల్సిందే '

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు రేషన్ బియ్యం 12 కిలోలు ఇవ్వాల్సిందేనని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగింది.ఆ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ పండుగ వేళ పేదలకు రేషన్ బియ్యాన్ని తగ్గించడం దుర్మార్గపు చర్యగా భావించారు. కేంద్రం మీద రాష్ట్రం రాష్ట్రం మీద కేంద్రం బొంకుతో ఇప్పటివరకు బియ్యం పంపిణీ చేయకపోవడం.విడ్డూరం అన్నారు.తక్షణమే .12 కిలోల బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల కుర్మయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలే జగన్, కడియాల మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, రాములు ,సహాయ కార్యదర్శిలు భగవంతు, పాండు,.సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఐటిఐ విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలి '

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లాలో ఐటిఐ చదువు తున్న ఎస్టీ,ఎస్సీ,బీసీ విద్యార్థు లకు ఉపకార వేత్తనాలు మంజూరు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. ఐటిఐ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఉపకార వేతనాలు మంజూరు చేయడం లేదని వారు అన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉపకార వేతనాలు మీదనే ఆధారపడి చదువుకునే పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాల్లో రూము లు అద్దెకు తీసుకొని చదువుతున్న వారు అద్దె చెల్లించలేక ఖాళీ చేసి ఊర్లకు వెళ తున్నా రని తెలిపారు . కొంత మంది రోజువారి గా తమ గ్రామాల నుంచి రోజు వారీగా కాలేజీకి వచ్చి పోయే వాళ్ళు బస్ పాస్ చెల్లించ లేక పోతున్నారని తెలిపారు. ఉపకార వేతనాలు వెంటనే మంజూరు చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. వినతి పత్రము సమర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి ఎం కురు మయ్య , మహబూబ్ నగర్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణు వర్ధన్, అధ్యక్షులు ఎ సత్యం , ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి నుంచి లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -మిడ్జిల్

మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో శనివారం నుంచి ఆదివారం వరకు రెండు రోజులపాటు లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహి స్తున్నట్లు సర్పంచ్ సునీత నరసింహారెడ్డి, తేరు దాత పండుగ ప్రదీప్ రడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భక్తులు మరియు ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా అహ్మదుల్లా ఖాన్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్ కర్నూల్ వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడిగా అహ్మద్దుల్లా ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సొసైటీ కార్యాల యంలో కోఆపరేటివ్ శాఖకు చెందిన సీనియర్ ఇన్స్పెక్టర్,ఎన్నికల అధికారి సి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. 11 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా అధ్యక్షుడిగా మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ అహ్మదుల్లా ఖాన్, ఉపాధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ముచ్చర్ల దినకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా కె ఎస్ సురేష్ జెమిని సురేష్ కోశాధికారిగా ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ సి సురేష్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా ఎం, చంద్రశేఖర్ రావు, తిప్పర్తి విజయ్ కుమార్, పుట్టపాగ వెంకటస్వామి, కొండ కింది మాధవరెడ్డి, హెచ్,ఉమాశంకర్, జి సత్యనారాయణ, కందికొండ మోహన్ లు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియలో సొసైటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు ఎండి అబ్దుల్లా ఖాన్, పరిపూర్ణం,పి,విజయ్ కుమార్, సాయిలు సాగర్, కందికొండ రమేష్ లతోపాటు ఏటిగడ్డ వెంకటేష్, మహమ్మద్ దర్వేష్, మహమ్మద్ నజీర్ అహ్మద్ లు ఉన్నారు. కోఆపరేటివ్ శాఖకు చెందిన జూనియర్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి ఉన్నారు. నూతన కార్యవర్గాన్ని కార్యవర్గ సభ్యులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో వీడియో జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన కార్యవర్గం తరపున అధ్యక్షులు అహ్మదుల్లా ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**మిడ్జిల్ :** మండలంలోని వాడియాల గ్రామంలో శుక్రవారం క్రికెట్ పోటీలను ఎస్సై రామ్ లాల్ నాయక్ సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువకులలో ఐకమత్యం పెరుగుతుందని తెలిపారు. క్రీడాకారులకు దుస్తులను సర్పంచి మంగమ్మ శ్రీనివాసులు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాదయ్య , పాండురంగారావు బుర్ర రవి బ్యాంగి మధు వెంకటయ్య, సుకుమార్ , శంకర్ ,రామ్ గౌడు, మంగలి నరసింహ, మంగలి రమేష్ , మంగలి మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికితీసేందుకే క్రికెట్ పోటీలు

**బాలానగర్ :** బాలానగర్ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసీ వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు దోహదం చేస్తాయని జడ్చర్ల గ్రామీణ సీఐ జములప్ప, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తిరుమలగిరి ఆంజనేయస్వామి దేవాలయం నూతన చైర్మన్ నేనావత్ జగన్ నాయక్ లు అన్నారు. శుక్రవారం బాలనగర్ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో యువకులు ఉమ్మడి తిరుమలగిరి క్రికెట్ ప్రీమియం లీగ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్రీడా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి పూనుకున్నదని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయిస్తున్నారన్నారు. ఇలాంటి లీడర్ పోటీలను నిర్వహించడం ద్వారా యువకులలో శారీరక దారుణ్యంతో పాటు మానసిక ఉల్లాసం స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. అలాగే తిరుమలగిరి ఎంపీటీసీ సభ్యులు వెంకట్ నాయక్ మరో 15 వేల రూపాయల సహాయాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాజాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి, క్రీడాకారులు, తిరుమలగిరి ఎంపీటీసీ సభ్యులు వెంకట్ నాయక్, తిరుమలగిరి గ్రామం పరిసర ప్రాంతాల యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం

**రాజాపూర్ :**రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన ఇడ్డి నర్సింహులు గౌడ్(45) ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషయం బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. ఆయన వెంటనే స్పందించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000/-రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకులద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హన్మగళ్ల నర్సింహులు, డైరెక్టర్ అల్లె తిరుపతయ్య, దేవేందర్, నజీమ్ బేగ్, కొంగళ్ల శ్రీను, నవీన్, జాబేర్, యువసేన నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

**రాజాపూర్ :** రాజాపూర్ మండలంలోని బోడగుట్ట తాండకు చెందిన నేనవత్ గణేష్(20) ప్రమాదవశాత్తు మరణించారు. .వారి మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించిన యువసేన సభ్యులద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యనాయక్, సుశీల రమేష్ నాయక్, మోహన్ దాస్, ప్రవీణ్, బాలు, సంతోష్, రాంసింగ్, తాండవాసులు, పాల్గొన్నారు.

**రాజాపూర్ :** రాజపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామనికి చెందిన మంగలి కవిత(35) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ యూవ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపారు. అనంతరం వారిమృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటించారు. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపా యలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు రాలు వార్డు మెంబర్స్ లింగమ్మ లాలూ నాయక్, మంగలి రమేష్, శ్రీకాంత్, మహేష్, ఎండి అజీమ్, డొప్ప కృష్ణయ్య, పాల్గొన్నారు.

## ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించండి : అదనపు కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రభుత్వ ప్రధానాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఐసీయూ, అత్యవసర విభాగంతో పాటు, మాత శిశు సంరక్షణ విభాగం ,జనరల్ ఓపి, డిస్పెన్సరీ ఎంసిఎచ్ డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను, తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఓపిలో ప్రతిరోజు వస్తున్న రోగులు, ఇన్ పేషెంట్స్ తో పాటు, ఎంసి హెచ్ డ్రగ్ స్టోర్ లో రిజిస్టర్ల నిర్వహణను తనిఖీ చేశారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన ముఖాముఖి మాట్లాడుతూ వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లతో సమావేశమై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల కోసం ఎవరు బయటకు వెళ్లకుండ చూడాలని చెప్పారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ ఇబ్బంది లేకుండా చూడాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ రామ్ కిషన్ ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

## దేశంలోనే అభివృద్ధిలో జడ్చర్ల నెంబర్ వన్ : ఎమ్మెల్యే



**బాలానగర్ :** దేశంలోనే అభివృద్ధిలో జడ్చర్ల నెంబర్ వన్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అన్ని అభివృద్ధి రంగాలలో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకుపోతుందని అందుకే ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చెందుతూ బిఆర్ఎస్ పార్టీకి ముందడుగు వేశారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గిరిజన తండాకు రక్షితమంచే నీటి సరఫరా పథకాలను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వాందేనని ఆయన అన్నారు. ప్రతి మండల కేంద్రం నుంచి గిరిజన తండాకు బీటీ రోడ్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు .ప్రతి చిన్న గిరిజన తండాకు రక్షిత మంచి నీటి సరఫరా పథకాన్ని ఏర్పాటు చేసి 24 గంటల నీటిని అందిస్తున్నామని ఆయన అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తూ రైతులను రారాజు చేయడానికి ముఖ్యమంత్రి కంకణం కట్టుకొని రైతులకు పెట్టుబడి కోసం రైతుబంధు పథకం రైతు బీమా పలు అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ రైతుల వెన్నంట ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఒక్క సెంటు భూమి ఉన్న రైతు చనిపోతే ప్రభుత్వమే భీమా చెల్లిస్తూ ఆ రైతుకు అకాల మరణంతో మరణిస్తే 5 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ఇస్తూ ఆదుకుంటున్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని గుర్తు చేశారు. వృద్ధులకు వితంతువులకు 57 సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తికి ఆసరా పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలుసమావేశంలో ప్రజలకు తెలియజేశారు. రైతులు సమావేశాలు ఏర్పాటు చేయడానికి రైతు వేదిక భవనాలను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టి అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే అన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమానికి అదనపు పారితోషకం ఇవ్వాలి

- ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యాదమ్మ

నవతెలంగాణ- మహబూబ్ నగర్



కంటి వెలుగు కార్యక్రమంలో వీధిలో నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు అదనంగా పారితో షికాలు చెల్లించాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యాదమ్మ కోరారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 2023 జనవరి 18 నుండి రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్ర మన్ని ఈ కార్యక్రమం సుమారు వంద రోజులు ఉంటుందని అధికారులు చెబుతున్నారు ఈ వంద రోజులు ఆశ వర్కర్ల కంటి వెలుగు పనిలో ఉండాలని ప్రభుత్వం చెబుతున్నది కానీ ఈ పనికి ప్రభుత్వం ఇప్పటివరకు అదనంగా వారితోష్కం నిర్ణయం చేయకుండా ఒకవైపు కంటి వెలుగు కార్యక్రమం సమయం దగ్గర పడుతుంది మరొకవైపు ప్రభుత్వం అదనంగా పారితోషికం పైన ఇంకా స్పష్టత ఇవ్వక పోవకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశాలు ఆందోళన చెందుతున్నారు రాష్ట్రంలో ఆశాలకు ఫిక్స్ వేతనం లేదు 12 పట్టి పారితోషకాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నది పారితేష్ కాల్ లిస్టులో కంటి వెలుగు కార్యక్రమం లేదు కంటి వెలుగు అనేది ప్రభుత్వ ప్రభుత్వం అదనంగా చేపడుతున్నది కార్యక్రమం అదనపు పనికి పారితోషకం చెల్లించాలని బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది ఒకటి కాదు రెండు కాదు సుమారు 100 రోజుల పనిని అదనపు పారిస్వల్స్ కం నిర్ణయం చేయకపోవడం వల్ల సమంజసం కాదు పనిని బట్టి పారితోష్కారాలు చెల్లించేటప్పుడు ప్రతి అదనపు పనికి పారితోష్ కాలు కూడా ప్రభుత్వము నిర్ణయం చేయాల్సిన అవసరం ఉంది కానీ ప్రభుత్వం అనేక సందర్భాలలో అనేక అదనపు పనులు ఉచితంగా ఆశాల రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు దీనికి ఆశాలు రాష్ట్రంలో తీవ్రంగా నష్టపోతున్నారు కావున కంటి వెలుగు కార్యక్రమానికి ఆశాలకు అదనంగా వారితోష్కారాలు చెల్లించాలని చెల్లించే అమౌంటును ప్రభుత్వం తొందరగా నిర్ణయం చేయాలని చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజల నిర్ణయం మేరకే ఎన్నికల్లో పోటీ

- నాగర్‌కర్నూల్ టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సంపాదన కాదు సర్వీసు ముఖ్యం.. ప్రజల నిర్ణయమెరకే ఎన్నికల్లో పోటీ చేస్తా. మా నాన్నగారు ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన సేవలే నేటికీ ఆనవాళ్లుగా ఉన్నాయి. మనలను నమ్ముకున్న ప్రజలకు వెన్నంటి ఉండడమే జీవిత ఆశయంగా పెట్టుకున్నామని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి కుమారుడు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. తన రాజకీయ భవిష్యత్తు సేవా తపన తదితర అంశాలను నవ తెలంగాణతో పంచుకున్నారు. ఆయన మాటల్లోనే మా కుటుంబము ఈ నియోజకవర్గ ప్రజల కోసం చేసిన సేవ అందరికీ తెలుసు. సొంత ఆస్తులను అమ్ముకొని ప్రజాసేవ చేసిన నేపథ్యం మాకుంది. నేను 1999 నుండి రాజకీయాలను నిశితంగా పరిశీలిస్తున్నాను.గతంలో ఎలక్షన్ వరకే రాజకీయ పార్టీల ప్రచారం ఉండేది. ఎన్నికల తర్వాత స్నేహపూర్వకంగా అన్ని పార్టీల కు చెందిన నాయకులు ప్రజలు కలిసి మెలిసి ఉండేవారు. ఇప్పుడు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే ఆందోళన కలిగిస్తుంది. ఎమ్మెల్యే కు చెందిన మనుషులా ఎమ్మెల్సీ మనుషులా... అని అడిగి కేసులు పెట్టే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నాయకుల దగ్గరకు రావాలంటేనే ప్రజలు బెదిరిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విషయంలోనూ ఎమ్మెల్యే తన మార్కును చూపిస్తున్నారు. ప్రజలు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. ప్రస్తుతం యువతలో మార్పురావాలి. విద్యావంతులు రాజకీయాలను పరిశీలించి ముందుకెళ్లాలి. స్నేహపూర్వక రాజకీయాలు రావాలి. ప్రజాసేవ ఉచిత సేవలో ఉన్న ఆనందం మరెందులో ఉండదు. తెలకపల్లి మండలం పర్వతాపూర్ లో ఒక పాత బావిని 200 ట్రాక్టర్లకు పైగా మట్టిని కొట్టి పూడ్చి వేశాము. మా సొంత డబ్బులతోనే ఇదంతా చేశాము. మాకు చేతనైనంత పని ఎవరడిగినా సహకరిస్తాము. 90 శాతం పనులు ఈ నియోజకవర్గంలో మా నాన్న చేసినవే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో నేను నియోజకవర్గంలో తిరుగుతుంటే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయి. సొంత డబ్బులతో వట్టెంలో 15 బోర్ బావులు మా నాన్న తవ్వించారు. ప్రజలకు దగ్గర కావాలి ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలకు వచ్చామన్న విధానానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నాం. మనకోసం ఉన్న వారి కోసం మనం పని చేయాలి. సంక్షేమ పథకాల అమలతోపాటు మానవీయ కోణంలో మా నాన్న సర్వీసును నేను కొనసాగిస్తాను. తాడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల కోసం ఇచ్చాము. పూడుకుర్తి లో ఎల్వి ప్రసాద్ కంటి ఆస్పత్రి కోసం మా సొంత భూమి 10 ఎకరాలు ఉచితంగా ఇచ్చాము. కూచుకుల్ల కొండమ్మ పేరుతో తూడుకుర్తిలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మించాము. ఇందులో పేదలు బడుగు బలహీన వర్గాల వారు ఉచితంగా శుభకార్యాలు చేసుకుంటున్నారు. భాగ్యనగర్ అనే గ్రామాన్ని మా అమ్మ పేరు మీద నిర్మించి మౌలిక వసతులు ఏర్పాటు చేశాం. పేదలకు ఎంతో మందికి ఫీజులు చెల్లిస్తే ఇప్పుడు డాక్టర్లు ఎస్సైలు డి.ఎస్.పి స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డిగ్రీ కళాశాలను ఇక్కడికి వచ్చేలా చేశారు. సొంత ఆస్తులు నమ్మి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు తప్ప ఏనాడు అవినీతికర పనులు చేయలేదు. నేను డాక్టర్‌గా ఈ ప్రాంతం నుండి ఎవరొచ్చినా ఉచిత వైద్యాన్ని నిర్వహిస్తున్నాను. ఇప్పటివరకు నాన్న అనేక రకాల సేవలు చేశారు. వారు మా కుటుంబం నుండి ఎవరైనా రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారు. అందుకే ఇకనుండి వైద్యవృత్తి చేసుకుంటూనే ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తాను. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా పోటీ చేస్తాను. నాన్న మంచితనం సేవా దక్పథం గుర్తించి అధిష్ఠానం మాకు ఈసారి అవకాశం కల్పిస్తుందని ఆశిస్తున్నాం.



## నిజాలను నిర్భయంగా రాసే పత్రిక 'నవతెలంగాణ'

నవతెలంగాణ - ఆత్మకూర్

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక 'నవ తెలంగాణ' అని కుమ్మరి వెంకటన్న, కార్యదర్శి నరసింహ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని రేచింతల గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నవ తెలంగాణ 2023 క్యాలెండర్‌ను బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక పేదల పక్షాన నిలబడి వారి సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న పత్రికగా పేరుగాంచినదన్నారు . కార్యక్రమంలో సర్పంచ్ సరోజ రాఘవేందర్ ,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి వెంకటన్న, కార్యదర్శి నరసింహయాదవ్, మాజీ సర్పంచ్ కీర్తిశేషులు మురళీధర్ రావు కుమారుడు లక్ష్మణరావు, వీఆర్ఏలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని అందుకుంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - కొత్తకోట

బాధిత కుటుంబాన్ని అందుకుంటామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జనంపల్లి శ్యామ్ కుటుంబాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కానాయపల్లి గ్రామానికి చెందిన ఈడిగి ఆశమ్మ, తోకలి పద్మ , విమలమ్మలు ఇటీవల రోడ్ ప్రమాదానికి గురైన బాధితులను వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడల్లో రాణించాలి

నవ తెలంగాణ - ఆత్మకూరు



క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని సీఐ కేఎస్ రత్నం సూచించారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానం సమీపంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పోలీస్‌శాఖ సమకూర్చిన వాలీబాల్ క్రీడా కారులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా కారులు శిక్షణ పొంది వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించి పట్టణానికి,క్రీడాకారుల తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో మహేష్‌గౌడ్, సీనియర్ క్రీడాకారులు ఖాదర్, క్రీడాభిమానులు బాలు, కిషోర్, దివాకర్ , సిరాజ్, అంజి , అఫ్రోజ్, హాజమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణ , మండలంలో కులాంతర వివాహాలు చేసుకున్న రెండు జంటలకు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఏ లక్ష్మణ్ కుమారుడు ఉదయ్ దంపతులు,మండలంలోని జూరాల గ్రామానికి చెందిన శంకర్(బసన్న) దంపతులకు, ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహం కింద, ఒక్కో జంటకు రూ.2,50,000/లు విలువజేసే చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులు ఇరువురు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## తుంపల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ - ఆత్మకూర్

మండలంలోని తూంపల్లి గ్రామంలో తూంపల్లి, వీరరాఘవపూర్ గ్రామాలకుచెందిన యువకులు క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటుకోవాలని పేర్కొన్నారు . కార్యక్రమంలో తూపల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్‌రెడ్డి, సర్పంచ్ శారద నరేష్, పేర్కొన్నారు. ఈ పోటీలు జనవరి 16 వరకు జరుగుతాయని మొదటి బహుమతిగా రూ.15,116లు మహేశ్వర్‌రెడ్డి, ద్వితీయ బహుమతిని శివకుమార్ రెడ్డి అందిస్తున్నట్లు తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును స్థానిక ఎస్సై మహేష్‌గౌడ్ , లక్ష్మీకాంత్ రెడ్డి రూ.5000ల ఆర్థిక సాయం చేశారని పేర్కొన్నారు.

## నాయకుడికి ఘన సన్మానం

నవతెలంగాణ - శ్రీరంగాపూర్



నూతన మున్సిపాలిటీ పెబ్బేరు కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులకు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడిని ఘనంగా సన్మానించారు. పెబ్బేరు మండల, పట్టణ నూతన అధ్యక్షులుగా నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, కారుపాకుల వెంకట్ రాములు వారి స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఆశన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం యాదవ్, సోపరి రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి సన్నిధిలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మున్సిపాలిటీ పరిధిలో వెలసిన నది అగ్రహారం ఆలయంలో లక్ష్మీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో దేశభక్తి, దైవ భక్తితో కూడిన చదువు నేర్చుకుందాం అనే ఉద్దేశంతో వేసిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి గెలుచుకున్న మహిళలకు బహుమతిని అందజేశారు.

## మహిళా భవనాల ఏర్పాటు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మహిళలకు మహిళ భవనాలు ఏర్పాటు చేసుకోబోతున్నామని జీబీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల బాలరాజు అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్జాల రమేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు నిర్వహించిన అచ్చంపేట డివిజన స్థాయి ముగ్గుల పోటీల బహుమతి ప్రదానోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మహిళలకు మహిళ భవనాలు ఏర్పాటు చేసుకోబోతున్నాం అన్నారు.అనంతరం విజేతలైన శ్రీరాం నగర్ కాలనీకి చెందిన భాగ్యలక్ష్మికి మొదటి బహుమతి కింద రూ. 6 వేల నగదు, వలపట్ల కాలనీకి చెందిన వరలక్ష్మికి రెండో బహుమతిగా 4వేల నగదు, టంగాపూర్ కాలనీకి చెందిన యామినికి మూడో బహుమతి కింద రూ. 3వేల నగదు, గోకుల్‌నగర్‌కు చెందిన తేజస్వినికి నాల్గో బహుమతిగా రూ.2వేలు, ఐదవ బహుమతగా లక్ష్మాపూర్ గ్రామస్తురాలు శిరీషకు వేయ్యి రూపాయలను నగదును అందజేశారు. ఫోటీలో పాల్గొన్న 105 మందికి ప్రోత్సాహక బహుమతి కింద రూ. 500లు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మా గౌడ్, పోరెడ్డి శైలజా విష్ణువర్ధన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమటీ చైర్‌పర్సన్ అరుణ, ఎంపీపీ లోక్యానాయక్ శాంతాబాయి, సీడీపీఓ, వెలుగు సంఘం ఏపీఎం, మోప్మా టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు, ఐకేపీ ఉద్యోగులు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే. తులసీరాం, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## 'పాతచట్ట ప్రకారం భూ రిజిస్ట్రేషన్లు చేయాలి '

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పాత చట్ట ప్రకారం భూ రిజిస్ట్రేషన్లు చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎం శంకర్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులకు వినతి మాల మహానాడు నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు నుంచి పట్వారీ, పటేల్, దొరలు, రెడ్ల పాలనలో వారి కింద పనిచేసిన వారికి మహాబాత్‌గా వారు ఇనాం , అసైన్డ్ భూములు సాదా కాగితాలపై రాసి ఇచ్చారని తెలిపారు. వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఇప్పుడు ధరణి ద్వారా చేసుకోవాలని దానికి కొత్త చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందన్నారు. కొత్త చట్టం వలన ఎస్టీ ,ఎస్సీ, బీసీ, మైనార్టీ ,ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. ఈ చట్టాన్ని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని కులాల ,జాతుల వారం ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మాల మహానాడు సహాయ కార్యదర్శి జెటీ కురుమయ్య, పెద్దకొత్తపల్లి మండల మాల మహానాడు అధ్యక్షుడు బండి సుబ్బయ్య ముచ్చబోతు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**నవతెలంగాణ - వనపర్తి :** ఈ నెల 18 నుంచి 100 రోజుల పాటు నిర్వహించనున్న రెండో విడత "కంటి వెలుగు" కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో "కంటి వెలుగు" కార్యక్రమంపై జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థా నిక సంస్థలు, అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో (28) బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించాలన్నారు. 255 గ్రామపంచాయతీలలో, ఐదు మున్సిపాలిటీలలోని 80 మున్సిపాలిటీ వార్డులలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివ రించారు. ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాలలో 300 మందికి, పట్టణ ప్రాంతాలలో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బందికి 24,537 రీడింగ్ అద్దాలను, 42 ట్యాబులను అందించడం జరిగిందని, 28 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభి ంచనున్నట్లు వివరించారు. శిబిరం నిర్వహణకు కావలసిన గదులు, టాయిలెట్లు, కంటిపరీక్షలకు వచ్చిన ప్రజలు కూర్చోవడానికి సరిపడ కుర్చీలు, బెంచీలు, విద్యుత్ సరఫరా, తాగునీటి వసతి సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలకు సమాచారం చేరవేయడానికి కావలసిన కరపత్రాలు, ఆహ్వాన పత్రాలు ప్రతి ఇంటికి అందించాలని పేర్కొన్నారు. రీడింగ్ లోపం ఉన్న వారికి కళ్లజోళ్లను అందజేస్తారన్నారు. ప్రిస్క్రైబ్డ్ కళ్లద్దాలను వారం,పదిరోజుల్లో అందించాలన్నారు. అవసరమున్న వారికి చికిత్స అందించాలని సూచించారు. కంటివెలుగు శిబిరాలను పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడీ టీచర్లు, ఆశావర్కర్లు,ఏఎన్ఎంలు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. జిల్లాలోని వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు రోజు వారి పరిధిలోని క్యాంపులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.అనంతరం వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఆశిష్ సంగ్వాన్, (రెవెన్యూ) వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, డీఎంహెచ్ఓ డాక్టర్ రవిశంకర్, ఏవో సాయినాథ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో.లు, ఎంపీవోలు, మండల ప్రత్యేక అధికారులు, పీఓలు, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఏపీఎంలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కంటి వెలుగుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**వనపర్తి :** ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న రెండో విడత కంటివెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాదు నుంచి కంటివెలుగు కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, వైద్యాధికారులు, పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమీషనర్లకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో కంటివెలుగు క్యాంపు ఎప్పుడు, ఏ ఏ ప్రాంతంలో నిర్వహిస్తారు అనే సమాచారాన్ని ముందుగానే ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యాంపు ఏర్పాటుకు కేటాయించిన సిబ్బందికి భోజనం, ఇతర వసతులను కల్పించాలని, కార్యక్రమ నిర్వహణను అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని తెలిపారు. 255 గ్రామపంచాయతీలలో, 80 మున్సిపాలిటీ వార్డులలో, 28 బృందాలతో ఏర్పాటు చేసినట్లు వివరించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) ఆశిష్ సాంగ్వాన్, డి వేణుగోపాల్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవిశంకర్, డి.పి.వో.సురేష్,ఏవో సాయినాథ్ పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్

నవ తెలంగాణ - కొత్తకోట



కానాయపల్లి శంకరసముద్రం నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్ అన్నారు. శుక్రవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష 2వ రోజుకు చేరింది. ఈ దీక్షా శిబిరానికి ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాలో రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కానాయపల్లిలో ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్లాట్లు, ఆర్ అండ్ ఆర్ బెనిఫిట్స్ ఇచ్చి, అంతేకాక సీ ఫామ్ డబ్బులు అందరికీ ఒకే విధంగా జమజేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నిర్వహించిన సోషియో ఎకానామిక్ సర్వేలో గ్రామానికి చెందిన చాలా మంది లబ్ధిదారులు మిస్సయ్యారని...వారికి లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ప్రభుత్వం వెంటనే 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని కోరారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజి కానాయపల్లి నిర్వాసితులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో కాంగ్రెస్ నాయకులు రాజేంద్రప్రసాద్, నారోత్తమ రెడ్డి, పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహీందర్ నాయుడు, శేఖర్ గౌడ్,స్వామి నాయుడు,భరత్ కుమార్, తిరుపతయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్, బోయేజ్, గొల్లబాబు, శేఖర్ రెడ్డి, సిఐటియు నిక్సన్, బీఎస్పీ నాయకులు మాసన్న, తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ : పాన్‌గల్

తెలంగాణ రైతు సంఘం రేమద్దుల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ 2023 నూతన క్యాలెండర్‌ను రెమద్దుల బస్టాండ్‌ఆవరణలో కొల్లాపూర్ మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. మాజీఎంపీపీ గాదెలసుధారాణి రత్న ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త తిరుపతయ్య, సీఐటీయూ మండల నాయకులు వెంకటయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, వ్యాకాస జిల్లా నాయకులు ఎం వెంకటయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు వెంకటయ్య బాల్‌రెడ్డి, శ్రీనివాసులు, ప్రజా సంఘాల నాయకులు నిరంజన్, కాజా, బాలస్వామి, కాశన్న, మల్లేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు




**వనపర్తి :** రంగారెడ్డి జిల్లామన్నెగూడలో జరుగుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభలకు వనపర్తి జిల్లా నుంచి ఉపాధ్యాయులు శుక్రవారంభారీగా తరలివెళ్లారు. సీనియర్ నాయకులు వెంకటయ్య జండా ఊపి ప్రారంభించారు. బస్,తుపాను, ఏడుకార్లలో నాయ కులు, కార్యకర్తలు బయలుదేరినట్లు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్ రవిప్రసాద్‌గౌడ్,డీ కృష్ణయ్య తెలిపారు.తరలివెళ్లిన వారిలో ఎండీ హమీద్,జ్యోతి , అరుణ, అశ్విని, వెంకటమ్మ, పీ శ్రీనివాస్ గౌడ్ ,తిమ్మప్ప , బీ.నరేందర్, బీ వెంకటేష్, నరసింహ, శ్రీనివాసులు , రామన్‌గౌడు, కురుమన్న ఉన్నారు.

# స్వార్థ రాజకీయాల కోసమే దీక్ష

- విండో మాజీ అధ్యక్షుడు సురేంద్రనాథ్‌రెడ్డి
- గ్రామానికి ఎమ్మెల్యే సహకారం ఉంది



నవ తెలంగాణ - కొత్తకోట

స్వార్థ రాజకీయాల కోసమే రాచాల యుగంధర్‌గౌడ్ దీక్ష చేస్తున్నారని సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కానాయపల్లి గ్రామంలో మాజీసర్పంచ్ రావుల రాజేశ్వరమ్మ నివాసంలో నిర్వాసితులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర సముద్రం నిర్వాసితులు లేకుండా జేఏసీ పొలిటికల్ పేరుతో మా ఊరికి సంబంధంలేని రాచాల నిర్వాసితుల పేరిట దీక్ష చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సాయంతో దాదాపు 400 మంది యువతి, యువకులకు ప్లాట్స్ మంజూరుకు కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం పునరావాస కేంద్రంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రూ.10 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రాజకీయ లబ్ది కోసం ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. తమ గ్రామానికి సంబంధంలేని వ్యక్తివి నువ్వు ఎలా దీక్ష చేస్తావని ఆయన ప్రశ్నించారు.కానాయపల్లి గ్రామంపై మీది సవతితల్లి ప్రేమ చూయిస్తున్నావని అన్నారు. నిర్వాసితులమైన మేము ప్రభుత్వం నుంచి లబ్ది పొందే సమయంలో మీరు ఇలా దీక్షల పేరుతో ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కార్యక్రమంలో శంకర్‌సముద్రం నిర్వాసితులు రావుల గోపాల్‌రెడ్డి, శేఖర్ గౌడ్ మురళీ ధర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ కృష్ణయ్య, నాగన్న పెద్ద కురుమన్న, సాయిలు, మురళీ, ధనుష్, రవీందర్ గౌడ్,నక్కల శాంతన్న, నక్కల అంజన్న, రమేష్‌రెడ్డి, రామన్ గౌడ్, రవి, రాములులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా నెంబర్‌వన్



నవ తెలంగాణ - వనపర్తి

రాష్ట్రంలోనే పంచాయతీ రాజ్ వ్యవస్థలో వనపర్తి జిల్లా నెంబర్‌వన్ స్థానంలో ఉందని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్‌సంఘ్వాన్ అధికారులకు సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ జన్మదిన వేడుకలను సందర్భంగా తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా శాఖ తరపున సీఈవో వెంకటరెడ్డి, మత్స్యశాఖ అధికారి రహ్మాన్, డీపీఆర్ఓ రషీద్ డీఆర్‌డీఏ నర్సింలు, కృష్ణయ్యా రామ్, మహేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ హెూమ్‌లో చిన్నారుల మధ్య అదనపు కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.అనంతరం కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గట్టుమీది భానుప్రసాద్ అధ్యక్షులు, సయ్యద్ రషీద్ ప్రధాన కార్యదర్శి, లక్ష్మీకాంత్ , విశ్వేశ్వర్ రెడ్డి సుజాత, గురు రాఘవాచారి, శ్రీనివాసరావ్, భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించే వరకు దీక్ష విరమించేదిలేదు

- రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

నవ తెలంగాణ - కొత్తకోట



కానాయపల్లి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే వరకు దీక్ష విరమించేది లేదని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కొత్తకోట పట్టణ చౌరస్తాలో అమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది ఏళ్లు కావస్తున్నా రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. విచారణలో తప్పిన లబ్దిదారులను వెంటనే గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. సీ ఫామ్ డబ్బులు అందరికి ఒకే విధంగా ఇవ్వడంతో పాటు పునవరాస కేంద్రంలో చూపబడిన భూమిని చదును చేసి ఇవ్వాలన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లతో పాటు ముంపువాసుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. కుడి కాలువ పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించాలని ప్రభుత్వం స్పష్టమైన (రాతపూర్వకంగా) హామీ ఇచ్చేంత వరకు దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఈదీక్షను అఖిల పక్షం ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రారంభించగా నిర్వేన్ సర్పంచ్ విశ్వనాథం, బీజేపీ నాయకులు రాసమోని సాయిరాం, కాంగ్రెస్ నాయకులు మహేష్ ముదిరాజ్‌లు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, అరవిందా చారి మహీందర్ నాయుడు, శేఖర్‌గౌడ్, స్వామి, సత్యనారాయణ, మల్లేష్, మేఘనాథ్ గౌడ్, ప్రవీణ్, లక్ష్మీ నరసింహ బాలారాజు నిర్వాసితులు బాజ శ్రీనివాస్, శివ కృష్ణ, నరేష్, వెంకటయ్య, బండరావిపాకుల నిర్వాసితులు మిద్దెరాములు తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాట కేసులో ఏడాదిపాటు జైలు


నవ తెలంగాణ - ఆత్మకూరు

అత్మకూరు మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో 2014లో నమోదైన ఒక కొట్లాట కేసు విషయంలో నిందితులకు కోర్టు ఒక ఏడాది జైలు ,రెండు వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు జూనియర్ మున్సిఫ్ కోర్ట్ వద్ద ఓ కొట్లాట విషయంలో క్రైమ్ నెంబర్ 101/2014, లో కేసు నమోదైనట్లు తెలిపారు. కేసు తుది తీర్పు ఆత్మకూరు న్యాయమూర్తి ఎస్.శిరీష శుక్రవారం తీర్పు ఇచ్చారు. ఈ తీర్పులో ఏళ్ల గట్టు అంజిరెడ్డి, ఎల్లగట్టు అనసూయమ్మకు సంవత్సరం పాటు జైలు శిక్ష, రెండువేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

## న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఉధృతం

**కందనూలు :** న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఉధృతం చేస్తామని కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి , ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జగన్‌నాయక్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలైన బాల్యనాయక్ గొంతుపై కాలు పెట్టి టీఆర్ఎస్ నాయకులు హత్య చేసేందుకు, మిద్దె రాములుపై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం , హత్యా నేరం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించే వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంఘటన జరిగి ఆరు రోజులు గడుస్తున్న పోలీసులు నిందితులను శిక్షించడంలో విఫలమయ్యారని వెంటనే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. ఈనెల 21 వరకు వారిపై చర్యలు తీసుకోకపోతే మండల కేంద్రంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్‌జిల్లాఅధ్యక్షులు వంశీకృష్ణ, ప్రధానకార్యదర్శి రవిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శనివారం 14 జనవరి 2023



## నేడు గోదా రంగనాయక స్వామి కల్యాణం

బిజినపల్లి -నవతెలంగాణ



మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గోదా రంగనాయక స్వామి కల్యాణం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కల్యాణానికి వచ్చే దంపతులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొనాలని కోరారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన రామ్ సాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చేతికి తీవ్రగాయాలతో ఇబ్బందితో బాధపడుతుండగా గమనించిన స్థానిక నేతలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్సకోసం సీఎం సహాయనిధి నుంచి రూ. లక్ష చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులు నరేందర్‌రెడ్డి, కార్యదర్శి కోట్లశ్రీనివాసులు, సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ బంగారయ్య, స్థానిక నాయకులు సతీష్, మధు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని ఎస్‌పీఆర్ పాఠశాలలో సంక్రాంతి ముగ్గులు, గాలి పటం ఎగరవేయడం పోటీలు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందుగా పాఠశాలలో విద్యార్థులచే రంగవల్లులు (ముగ్గులు), గాలి పటం ఎగరవేయడం పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్

నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్



శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం ప్రాంగణం అన్నిహంగులతో, భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు లేకుండా అన్ని వసతులతో ముస్తాబు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 15 నుంచి 22వరకు ఉమామహేశ్వర దేవస్థానంలో అన్నదానం నిలిపివేయబడుతున్నదని భక్తులు గమనించాలని కోరారు. తిరిగి 23 నుంచి యథావిధిగా అన్నదానం ప్రారంభమవుతుందని తెలిపారు. జనవరి 15నుంచి జాతర ప్రారంభ మతున్నందున ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుం టారని తెలిపారు.

## పోలీసులకు సమాచారం ఇవ్వాలి: ఎస్సై

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు వెళ్లే వారు పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై శంషోద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేంకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు, బం గారం ఆభరణాలు పెట్టొద్దని, వాటిని బ్యాంకు లాకర్లలో లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవడం ఉత్తమమన్నారు. అలాగే విలువైన వాహనాల తాళాలు వెంటతీసుకుని వెళ్తే మంచిదన్నారు. అలాగే ఇం టి ముందు తలుపులకు సెంటర్ లాక్‌వేసి బయట గొళ్లెం పెట్టొద్దని, ఇళ్లకు నా సిరకం తాళాలు వాడొద్దని తాళం కనపడకుండా డోర్ కర్టన్స్ వేయాలన్నారు. మీ ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని ఊరికి వెళ్లిన తర్వాత ఇంటి పక్క వారికి ఫోన్‌చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలన్నారు. మీ ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటుచేసుకొని, వాటిని మీ మొబైల్‌కి అను సందానం చేస్తే, మొబైల్‌ఫోన్ ద్వారా సీసీకెమెరా దృశ్యాల ను ఏపాటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. మీకు ఎవరిమీదైనా అనుమానం వచ్చి నా వెంటనే 100టోల్ ఫ్రీ నెంబర్‌కుగాని ఫోన్‌నెంబర్ 9440904758కు చేయాల న్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నవ తెలంగాణ -తాడూరు

మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై శ్రీనివాసులు మండలం ప్రజలకు సూచించారు. వేరే గ్రామాలకు సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు తమ ఇండ్లకు తాళాలు వేసి ఇరుగుపొరుగు వారికి చెప్పి వెళ్లాలన్నారు. గ్రామంలోని యువకులు ఎలాంటి తగాదాలకు వెళ్లకుండా కుటుంబతో కలిసి సంక్రాంతి సంబురాలు చేసుకోవాలని మండల ప్రజలను కోరారు.

## నేడు వెంకటేశ్వర స్వామి కళ్యాణం

నవ తెలంగాణ -కొల్లాపూర్

మండలంలోని సోమశిలలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం శ్రీదేవిభూదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గోవింద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్యకళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

- యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రమేష్..

నవ తెలంగాణ- వెల్దండ

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రమేష్ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. 2018 ఎన్నికలలో కేసీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను మోసం చేశారని ఆయన విమర్శించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అండగా పోరాటం చేస్తామని అన్నారు. రాబోయే శాసనసభ, లోక్ సభ ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిరుద్యోగ యువత తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు.

## మొక్కలకు నీటిని తప్పనిసరిగా పట్టాలి

- ఎంపీడీవో మోహన్‌లాల్

నవ తెలంగాణ- వెల్దండ

వేసవి కాలం సమీపిస్తుండటంతో ప్రతి మొక్కకు నీటిని తప్పని సరిగా పట్టాలని ఎంపీడీవో మోహన్‌లాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోచమ్మగడ్డతండాలో పర్యటించారు. వాటర్ డే సందర్భంగా మొక్కలకు నీరు పోశారు. మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. 2023కు సంబంధించి హరితహారంలో భాగంగా నర్సరీల ద్వారా మొక్కలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌వరలక్ష్మి పంతునాయక్, గ్రామ కార్యదర్శి సురేందర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



- ఎంపీడీవో ప్రభాకర్

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో ఈనెల 18 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ సూచించారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో హెల్త్ సూపర్వైజర్ దార ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన కార్యక్రమానికి ఎంపీపీ బక్క రాధ జంగయ్య మాట్లాడుతూ.. మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని, ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని వారి వారి గ్రామాల్లో కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, వైద్య అధికారి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కో -ఆప్షన్ కలీం పాషా, హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శుక్రవారం మండలంలోని మండల సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్యఅధ్యక్షతన సర్పంచులకు, ఎంపీటీసీలకు వార్డు సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ఈ నెల 18నుంచి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ సంధ్య, డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో చేన్నమ్మ, ఎంపీ వో వెంకటయ్య, ఎండీ పసియుద్దీన్, ఎంపీహెచ్‌వో మధునాయక్, సూపర్వైజర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో..

## దళిత టీచర్ మల్లికార్జున్‌పై దాడి చేసిన మతోన్మాదులను శిక్షించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి




నవతెలంగాణ -కందనూలు

నిజాంబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జునను కులం పేరుతో దూషిస్తూ గ్రామవీధుల్లో ఊరేగించి అనాగరిక చర్యకుపాల్పడిన ఆర్ఎస్ఎస్ బీజేపీ మతోన్మాదదుండగులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దళితులైన మల్లికార్జున్ టీచర్‌ను కులంపేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామాల్లో కులబహిష్కరణలు జరుగుతున్నాయని ప్రభుత్వం పట్టించుకో వడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వినాయకుడి చందా ఇవ్వలేదని కక్షతో ఉపాధ్యాయుడిని ఇలా చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ తన భావజాల అనుగుణంగానే ఇటువంటి దారుణాలకు పాల్పడుతుందన్నారు. అధికారంలోకి రాకమునుపే ఇటువంటి మనువాద కిరాతక చర్యలకు పాల్పడుతున్న బీజేపీ అధికారంలోకివస్తే రాష్ట్రంలో అట్టడుగువర్గాల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. దళిత గిరిజనుల హక్కులను కాపాడేందుకు సీఐటీయూ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ నెల17న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు పర్వతాలు, ఫస్యుద్దీన్, రామయ్య, మల్లేష్, పార్వతమ్మ, దశరథం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం..



నవ తెలంగాణ- వెల్దండ

యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన మండల పరిధిలోని పెద్దాపూర్‌కు చెందిన తక్కళ్ళపల్లి శేఖర్‌ను శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మట్టవెంకటయ్యగౌడ్, పర్వత్‌రెడ్డి జోగయ్య, పుల్లయ్య, మధుసూధన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్‌లు శాలువాలు కప్పిపూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తగా నిరంతరం కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలుగా పనిచేస్తున్న శేఖర్ కృషిని గుర్తించి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీలో చోటు కల్పంచడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర శ్రీను, యువజన కాంగ్రెస్ జిల్లా, ముదిగొండ రమేష్, కొండల్ యాదవ్, లింగం, భరత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, కానుగుల దశరథం, తిరుపతి రెడ్డి, చెన్నయ్య, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడలో జాతీయస్థాయిలో రాణించాలి

- టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య

నవతెలంగాణ -అచ్చంపేట

గ్రామీణ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు యువత కృషి చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిడాక్టర్ మోపతయ్య సుచిం చారు. లింగాల మండల పరిధిలోని వల్లభపూర్‌లో శుక్రవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మెపతయ్య ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి మోపతయ్య మాట్లాడారు.. యువత చదువుతోపాటు క్రీడల్లో రా ణించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడల్లో రాణించే యువతను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్స హించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా క్రీడలు, విద్యని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులు క్రీడలలో రాణించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తన వంతు పాత్ర పోషిస్తానని, క్రీడలను ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా ముందుంటానన్నారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రారంభించే క్రమంలో మోపతయ్య క్రీడాకారులను ఒక్కొక్కరిగా పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి క్రీడలు ప్రారంభించారు. క్రీడల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచి గెలుపొందే జట్టుకు తాను మొదటి బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రెండో బహుమతి ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు టీడీపీ సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రావు, నాయకులు మల్లేష్, లింగస్వామి, శ్రీనివాస్, బాబు, నిరంజన్, శ్రీను, అశోక్ గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ క్రాస్ సొసైటి అధ్వర్యంలో చెంచులకు రాజశ్రీకోళ్ల పంపిణీ



చెంచులకు రాజశ్రీ కోళ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ- అచ్చంపేట

రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ అధ్వర్యంలో చెంచులకు రాజశ్రీకోళ్ల పంపిణీ చేశారు. శుక్రవారం అటవీ ప్రాంతంలోని అప్పాపూర్‌పెంట పంచాయతీ పరిధిలోని ఈర్లపెంట, సంగిడిగుండాల పెంట, మెడిమల్కల, పుల్లయపల్లి, అప్పపూర్, బౌరపూర్ పెంటలలోని చెంచుకుటుంబాలకు తెలంగాణ గవర్నర్ శ్రీమతి తమిళసై సౌందరరాజన్ ఆదేశాలమేరకు రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ సహకారంతో రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సెక్రటరి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గవర్నర్ శ్రీమతి తమిళసై సౌందరరాజన్ ఆదేశాలమేరకు కలెక్టర్ ఉదయ్‌కుమార్, చైర్మన్ డా సుధాకర్‌లాల్ సూచనల మేరకు అప్పాపూర్‌పెంట పంచాయతీ పరిధిలోని చెంచు పెంటలలో కుటుంబానికి 10కోళ్ల చొప్పున 2500 కోడి పిల్లలను పంపిణీ చేశారు. చెంచులు ఈ రాజ శ్రీ రకం కోళ్ల పెంపకం ద్వారా పౌష్టిక ఆహారం, ఆర్థికసహాయం లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పాపూర్‌పెంట సర్పంచ్ బలగురువయ్య, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణారావు పాల్గొన్నారు.

# ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభం

**తాడూర్** : మండలంలోని రాష్ట్రస్థాయి వృషభరాజుల పోటీలు అంబేద్కర్ విగ్రహం పక్కన ప్రైవేట్ స్థలంలో శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి హాజరవుతునట్లు నిర్వాహకులు మల్లేష్, ప్రసాద్, వస్పరి మల్లేష్, చింత కురుమూర్తి, వెంక టనారాయణ తెలిపారు. ఈ కార్యక్ర మానికి మొదటి బహుమతికి ఎంజేఆర్‌ట్రస్ట్ రూ. 60వేలు, ద్వితీయ బహు మతి రూ.50వేలు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, తృతీయ హుమతి రూ. 30వేలు, గౌరమ్మ శ్రీరామ పౌల్ట్రీఫారం ఇండస్ట్రీ, నాలుగో బహు మతి రూ. 21వేలు, చిన్నపరెడ్డి ఐదోబహుమతి రూ. 15వేలు ఇవ్వనున్నారు. అన్న దాత కీర్తిశేషులు హన్మంతు, రామచంద్రయ్య వారికుమారుడు యర ప్రసాద్ వారిసౌజన్యంతో ఈ పోటీలను నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో ప్రజలు హాజరై రైతుసంబరాలను జయప్రదం చేయాలని కోరారు.

# జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల రామయ్య

నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న 36 మంది సెక్యూరిటీ గార్డులు స్వీపర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం 16,500 వేతనం వెంటనే చెల్లించాలని జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో పనిచేసే సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడం కాంట్రాక్టర్ యొక్క నిర్లక్ష్యమన్నారు. 330 పడకల ఆస్పత్రికి కేవలం 36 మంది మాత్రమే పని చేస్తున్న సిబ్బందిని పెంచడంలో మాత్రం స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ఏమాత్రం పట్టించుకోకపోవడంతో కార్మికుల నష్టపోతున్నారని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులు ఉందన్నారు. దాదాపు 30సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వేతనాలు మాత్రం పెరిగిన ధరలతో పోలిస్తే నామమాత్రంగా ఉన్నాయన్నారు. కేవలం 7600 రూపాయల వేతనంతో కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కొత్త టెండర్లు వచ్చిన టెండర్లు దక్కించుకోవడంలో పోటీపడిన ఇద్దరు కాంట్రాక్టర్ల మధ్య కార్మికులు నష్టపోతున్నారని, దీని మూలంగా జీవో 60 ప్రకారం కార్మికులకు ప్రతినెలా 16,500 రావాల్సి ఉన్న ఇద్దరు కాంట్రాక్టర్ల మధ్య పోటీపడి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారన్నారు. టెండర్లు ముగిసి 8నెలలు కావస్తున్నా ఇప్పటివరకు టెండర్ పూర్తి చేయకపోవడంతో కార్మికులకు రావాల్సిన వేతనాలు ప్రభుత్వ ఖజానాలో జమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా జనరల్ ఆస్పత్రి టెండర్లు ఎవరికో ఒకరికి కేటాయించేవిధంగా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న 2 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు రాధా, బాలకృష్ణమ్మ, మన్నెమ్మ, రంజాన్, జ్యోతి, రేణుక, కృష్ణవేణి, శేఖర్, గిరి, బాలకృష్ణ, నారాయణ, వెంకటేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పరీక్షకు14మంది విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ -కందనూలు

క్లాస్మేట్‌క్లబ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ డివిజన్ లెవెల్ ఆంగ్లపదజాల పరీక్ష ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలో తెలకపల్లి, నాగర్‌కర్నూల్, తాడూర్, బిజినపల్లి మండలాలకు చెందిన 70మంది విద్యార్థులు డివిజన్ లెవెల్ పోటీలో పాల్గొన్నారు. క్లాస్మేట్‌క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి పరీక్షకు 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులు రాజు రూ. 5వేలు, రిటైర్డ్ జీహెచ్‌ఎం విశ్వనాథం జడ్చర్ల రూ. 2500 రూపాయలు, గౌతమ్‌రాజ్ 1500 రూపాయలు స్పాన్సర్‌కు అందజేశారు. ఈ కార్యక్రంమలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జీహెచ్‌ఎం శ్రీధర్, క్లాస్మేట్‌క్లబ్ ప్రతినిధులు కూన రవికుమార్, శివప్రసాద్, రాజేందర్‌రెడ్డి ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, కొండారెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు రఘురాంరెడ్డి, ఆంజనేయులు, పీఆర్‌వో సుబ్బయ్య, క్లాస్మేట్‌క్లబ్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పీపీఎల్ టోర్నీ ప్రారంభించిన ఎంపీటీసీ

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని పల్గుతండాలో నిర్వహిస్తున్న పల్గు తండా ప్రీమియర్ లీగ్ పోటీలను చౌదర్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు మోతిలాల్‌నాయక్ శుక్రవారం ప్రా రంభించారు. పల్గు తాండలో (పీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సర్పంచ్ బక్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించి శారీరక దృఢత్వాన్ని కల్గి స్తుందన్నారు. క్రీడలతో మమేకమైన ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సమా నంగా పరిగణిస్తే ఉజ్వల భవిష్యత్ తథ్యమని అయన పేర్కొన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాలలో అధిక శాతం యువత క్రీడలకు దూరమై భవిష్యత్ ను నాశనం చేసు కుంటున్నారని అయన వాపోయారు. అనంతరం మోతిలాల్ నాయక్ వ్యక్తిగ తం గా క్రీడాకారులకు సమకూర్చిన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ నాయక్, ధర్మా నాయక్, రమేష్ నాయక్, వినోద్ నా యక్, కేశ్యా, వార్డు సభ్యులు అంజినాయక్, నిర్వాహకులు మహేష్, శ్రీను, సంతోష్, రవి, నవీన్, హర్య, నర్సింహ, సురేష్, చంద్ర శేఖర్, శివ పాల్గొన్నారు.



## సంక్రాంతి శుభాకాంక్షలు: ఎస్పీ

**ధరూర్:** జిల్లా ప్రజలకు ఎస్పీ రంజన్ రతన్ కుమార్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్లే వారు తగుజాగ్రత్తలు పాటించి సురక్షితం గా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఇండ్లను విడిచే వెళ్లే సమయంలో ఇంట్లో బంగారు, నగదు దొంగతనాలకు గురికాకుండా భద్రపరచుకోడం, సెలవుల్లో పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో తగు సూచనలు పాటించాలని జిల్లా ప్రజలను కోరారు. కార్లు, బైక్‌ల మీద పండుగ సెలవులకు వెళ్లే వారు మద్యం తాగి వాహనాలు నడుపరాదని సూచించారు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఇంట్లో ఉంచక పోవడమే మంచిదని తెలిపారు. ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండల పరిధిలోని చింతలకుంట, వాగుతాండ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను మహేశ్వరమ్మ రూ. 60వేల చెక్కును, చికిత్స నిమిత్తం తిరుమలేష్ కి రూ. 48వేలు, గోపాల్‌నాయక్‌కి చికిత్సనిమిత్తం రూ. 44వేల చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ రఘుకుమార్‌శెట్టి, మండల అధ్యక్షుడు రాముడు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్‌రావు, పూడూరు చిన్నయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రెండో విడత కంటి వెలుగును విజయవంతం చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ- ధరూర్

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18 నుండి ప్రారంబమయ్యే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని హరిత హోటల్‌లో జిల్లా ఆరోగ్యశాఖ అధ్వర్యంలో కంటివెలుగు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు, 77మున్సిపల్ వార్డుల లో కంటివెలుగు ప్రణాళిక ప్రకారం 25బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బృందాలన్ని తప్పనిసరిగా ముందురోజే క్యాంపులను విజిట్ చేయాలన్నారు. ప్రజలకు సమాచారం, కరపత్రాలు గ్రామంలోని ప్రతి ఇంటికి ఆశలు, చేర్చే విధంగా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ కంటిపరీక్ష కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఈ నెల 18న మధ్యాహ్నం ఒంటిగంటకు సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లాలో ప్రారంభిస్తారని, జిల్లాలో అన్ని మండలాల్లో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గ్రామంలో ప్రతిఇంటికి కంటి వెలుగు పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో క్యాంపులలో ఏ సమస్య వచ్చిన కంట్రోల్ రూం నెంబర్ 6281935072 కు తెలపలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ అపుర్వ చౌహాన్, సీఈవో , అధికారి ముసాయిదాబేగం, జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, ఆర్‌డీవో రాములు, మున్సిపల్ కమిషనర్లు నరసింహులు, దయానంద్ పాల్గొన్నారు.

**అసంఘటిత కార్మికుల సంక్షేమానికి కృషి**

అసంఘటిత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శుక్రవారం కల్లెక్టరేట్ సమావేశపు హాల్‌లో జిల్లాకార్మిక శాఖ, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, జిల్లా అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అసంఘటిత కార్మికులందరినీ ఈశ్రం పోర్టల్‌లో నమోదుచేసి వారికీ సామాజిక భద్రతతోపాటు వివిధ సంక్షేమ పథకాలను అందించనున్నట్లు వివరించారు. ఈఎస్ఐ సౌకర్యంలేని అసంఘటిత కార్మికులు ప్రావిడెంట్ ఫండ్ విభాగంలో ఎలాంటి రుసుము లేకుండా కామన్ సర్వీస్ సెంట ర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, వీధి వ్యాపారాలు చేసే వారంతా అసంఘటిత కార్మికుల జాబితాలోకి వస్తారన్నారు. నమోదుచేసుకొని కార్డు తీసుకున్న కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.2 లక్షలు ప్రమాద భీమా వర్తిస్తుందని, పాక్షికంగా అంగవైకల్యం జరిగితే రూ. లక్షా ఆర్థికసాయం పొందుతారని తెలిపారు. వడ్డేపల్లి, అయిజ గద్వాల మున్సిపాలిటీల లో ఈ పోర్టల్‌కు ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియ మించి ప్రతి కార్మికుడి పేర్లు నమోదు చేసి, కార్మికుల పూర్తి వివారాలను పొందు పరచేలా చూడాలని మున్సిపల్ కమిషనర్‌లకు ఆదేశించారు.సహాయ కార్మిక శాఖఅధికారి మహేష్‌కుమార్ మాట్లాడుతూ.. అసంఘటిత కార్మికులందరూ కేంద్ర ప్రభుత్వం యొక్క వివిధ సంక్షేమ పథకాలను పొందుటకు పోర్టల్‌లో ప్రతి కార్మికుడు నమోదుచేసుకోవాలని కోరారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో సీసీరోడ్ల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకుసాగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డితో కలిసి పంచాయతీ రాజ్ ఇంజ నీర్లతో నియోజకవర్గంలోని సీసీరోడ్ల పరిస్థితి, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 -22 సంవత్సరానికి గాను రోడ్డునిర్మాణానికి జిల్లాకేంద్రానికి రూ.3 కోట్లు నిధులు మంజూరైందని అన్నారు. వాటిలో రూ. 2.50 లక్షలు పనులకు సంబంధించిన ప్రణాళికలు ఇదివరకే పంపడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా రూ. 50లక్షలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నియోజ కవర్గంలోని అన్నిమండలాలకు సంబంధించిన బీటీ, సీసీరోడ్లకు సంబంధించి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు నివేదిక అనుగుణంగా తయారు చేసిపంపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ అపుర్వచౌహాన్, సీపీవో లక్ష్మన్, డీఈఈ రవీందర్, ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్‌కుమార్, కార్మికశాఖ అధికారి మహేష్‌కు మార్, జెడ్పీసీఈవో విజయనాయక్, మహిళాశిశు సంక్షేమా ధికారి ముషాయిదాబేగం, మున్సిపల్ కమిషనర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.




## " హాత్ సే హాత్ జోడో అభియాన్"

నవతెలంగాణ -ధరూర్

జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ కాంగ్రెస్ నాయకులకు ఈ నెల 26నుంచి హాత్ సే హాత్ అభియాన్‌ను కలుపుదాం అనే కార్యక్రమానికి గ్రామ గ్రామాన తీసుకుని భారత్‌జూడో యాత్ర సారాం శం వివరించే కార్యక్రమానికి విజయవంతం చేసేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి కోరారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నేపథ్యంను అనుసరించి " హాత్ సే హాత్ జోడో అభియాన్" (చేయి చేయి కలుపుదాం కుల మతాల విభేదాలను దూరం చేద్దామనే కార్యక్రమంలో ప్రతి కార్యకర్త సిద్ధహస్తులై ఉండాలని ఆయన కోరారు.

## దుకాణ వెండింగ్ జోన్‌షెడ్ పనుల పరిశీలన

నవతెలంగాణ- ధరూర్

పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహాయ సహకారంతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న కూరగాయలు, నిత్యవసరాల సరుకుల అమ్మకాల కొరకు వీధి విక్రయదారుల దుకాణ వెండింగ్ జోన్ షెడ్ల పనులను మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్ శుక్రవారం పరిశీలించి అక్కడ ఉన్న సమస్యల గురించి చిరు వ్యాపా రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఆధునిక సౌకర్యాలతో కూరగాయల మార్కెట్‌ను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీలైనంత త్వరలోనే అన్ని సౌకర్యాలతో పనులను పూర్తి చేసి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని చైర్మన్‌కేశవ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్స్ టీ శ్రీను, శ్రీమన్నారాయణ, కృష్ణ, పార్టీ నాయకులు రంజిత్, ఫారూఖ్ మోబిన్, బద్రి, మెకానిక్‌మధు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ ధనలక్ష్మికృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు గెలిచినవారికి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తికి పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేశారు. వారికి గ్రామ ప్రజలు మహిళలు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. మొదటి బహుమతి కే పద్మ రూ. 3016, ద్వితీయ బహుమతి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 2016, తృతీయ బహుమతి, మాల జై శ్రీ 1016, నాలుగో బహుమతి అమృత 516, ఐదోబహుమతి జూనియర్ కాలేజ్ విద్యార్థులు 516 అందజేశారు. అనంతరంసర్పంచ్ గ్రామ ప్రజలకు భోగిపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. కే శారదచంద్రశేఖర్, కె రమేష్, మహబూబ్‌బాషా, ఎస్సీ గోపాల్, భీమ్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేర్వేరు ఘటనలో ఇద్దరు మృతి

నవతెలంగాణ - ధరూర్

గద్వాల మున్సిపాలిటీ పరిధిలో జమ్మిచేడులో విద్యుదాఘాతంతో విష్ణు (25) మృతి చెందారు. శుక్రవారం ఉదయం విష్ణు స్నానంచేసి ఫోన్‌బోర్డు తీయడానికి వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. దీంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి పలువురు ప్రముఖులు చేరుకొని సంతాపం తెలిపారు.

పురుగుల మందు సేవించి.. ఒకరు మృతి చెందిన సంఘటన జమ్మిచేడులో చోటుచేసుకుంది. ఈరన్న (38) అనే వ్యక్తి పురుగుల మందుసేవించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

- ఎంపీటీసీ కలిమిచర్ల గోపాల్

నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడల వల్ల యువతలో ఐకమత్యం పెంపొందుతుందని.. క్రీడలతో మానసిక ఉల్లాసం ఏకాగ్రత సిద్ధిస్తాయని ఎంపీటీసీ కలిమిచర్ల గోపాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో ఆర్ పీఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు క్రికెట్‌కిట్టు అందజేసిన అనంతరం క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాణిహరీష్, పాలమూరు జిల్లా బీజేవైయం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, శివశంకర్, జగన్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు



నవతెలంగాణ -ధరూర్

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ హెచ్చరించారు. పట్టణంలోని శుక్రవారం ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో వివిధ మండలాల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన 22 మందికి ట్రాఫిక్ ఎస్ఐ విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి తెలిపి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలను నడిపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్సును రద్దు చేస్తామని అన్నారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ పెట్టుకొని వాహనాలను నడిపించాలని సూచించారు. ప్రయాణం సమయంలో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడరాదని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని త్వరలో జరగబోయే ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు జాతర పోస్టర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఈవో ఎమ్మెల్యేకి పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ధరూర్, గద్వాల, కేటీదొడ్డి మండలాలు పార్టీ అధ్యక్షుడు విజయ్, రాముడు, ఉరుకుందు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, ప్రభాకంగౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, ఆలయ ఈవో కవిత, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పై సమీక్ష

నవతెలంగాణ- కృష్ణ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు మండలంలో అన్నివిధాలుగా సిద్ధం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా జీవీ హెచ్‌వో డాక్టర్‌శ్రీనివాస్ కుమార్ అధికారులను సూచించారు. మండలంలో శుక్రవారం పర్యాటించి పరిశీలించారు. జిల్లా పాలనాధికారి ఆదేశాలమేరకు అన్ని గ్రామాల్లో ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీటీచర్లు అన్నివిధాలుగా సిద్ధతులను చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో చాటింపువేసి ప్రజల్లో కంటివెలుగుపై చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోశ్రీనివాస్, ఎంపీవో విజయలక్ష్మి, పశు వైద్యసిబ్బంది లింగన్న తదితరులు ఉన్నారు.



## పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. గద్వాల పట్టణ మున్సిపాలిటీకి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నరసింహ శుక్రవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధికి తదితర కార్యక్రమాలపై దృష్టి సారించాలని కమిషనర్‌ను ఆదేశించారు.

## స్మశాన వాటికలో విద్యుత్ కలెక్షన్

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోనిచిన్నపొర్లలోని స్మశాన వాటికలో నూతనంగా ఏర్పాటుచేసిన వి ద్యుత్ స్తంభానికి విద్యుత్‌కలెక్షన్ ఇచ్చినట్లు చిన్నపొర్ల సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులతో పనులు చేయిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజీపల్లి సమీపంలో సమీపంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారం భమయ్యాయి. స్వామివారి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజూ స్వామివారికి అంకురార్పణ సుదర్శన హెూమం చేశారు. సాయంత్రం శ్రీ వేద విశ్వనాథ మం దిరం నుంచి స్వామివారి గుట్టపైకి గ్రామానికి చెందిన భక్తులు పల్లకిలో స్వామి వారిని మోస్తూ తరించిపోయారు. అంతకుముందు మేళా తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పురుషులు స్వామివారి గుట్టపై విశాల ప్రాంగణంలో కోలాటం వేశారు. స్వామివారి ఆలయంలో భజన మండలి సభ్యులు తెల్లవారులు భజన కీర్తనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతమ్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు చిలుక భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాందేవ్ రెడ్డి, రమేష్, బాలస్వామి, ఎల్లారెడ్డి, వెంకటయ్య, బాలనాగయ్య పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ- ధరూర్

మండలంలోని నీలహళ్లిలో జంగిల్‌సాబ్ ఉర్సుఉత్సవాల సందర్భంగా తాత దర్గాను నడిగడ్డ హక్కుల పోరాటసమితి జిల్లా చైర్మన్‌గొంగళ్ల రంజిత్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మునెప్ప, రాము, జగదీశ్, హనుమంతు, తిప్పన్న, చంద్రశేఖర్, నరసింహులు, వీజెంద్ర తదితరులు గొంగళ్ల రంజిత్‌కుమార్‌ను సన్మానించారు. అనంతరం మల్లేశ్ ఇంటిలో ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, మండల అధ్యక్షుడు గోవిందు, నాయకులు పరుశురాముడు, రంగస్వామి, వెంకటేశ్, రామాంజనేయులు, శివన్న ఆంజనేయులు, మహానంది, సుదర్శన్‌లతోపాటు మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, మండల కార్యదర్శి తిమ్మప్ప, లక్ష్మన్న, గోపాల్, భూపతినాయుడు, కేటీదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్‌గౌడ్, ఉపేంద్ర, దొడ్డన్న, అంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తీసుకున్న రుణాన్ని చెల్లించాలి

నవతెలంగాణ -నర్వ

సహకార సంఘం నుంచి రుణం తీసుకున్న ప్రతిరైతు తీసుకున్న రుణంలో అపరాధ రుసుము నుంచి 50శాతాన్ని మినహాయించి తక్షణమే చెల్లించాలని చైర్మన్ లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. సొసైటీకింద రుణం పొందిన రైతులకు ఓటీఎస్ గురించి పలుసూచనలు చేసి అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక రుణాలను ఓటీఎస్ పూర్తిగా చెల్లించడం సువర్ణఅవకాశమన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బకాయిల వసూలు విషయంలో సిబ్బందిసైతం గ్రామ గ్రామాలు తిరిగి రైతులకు అవగా హన కల్పించి వసూలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు రుణాన్ని చెల్లించిన రైతులను ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలన్నారు.



## విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -ధరూర్

గద్వాల పట్టణానికి చెందిన విద్యార్థిని సాక శ్రీపాల ప్రభుత్వ బాలుర ఉన్నత పా ఠశాల ఎన్‌సీసీలో శిక్షణపొంది హైదరాబాద్ కోటి ఉమెన్స్ తెలంగాణ మహిళ విశ్వవి ద్యాలయంలో డిగ్రీసెకండ్ ఇయర్ చదువుతూ ఎన్‌సీసీ సర్టిఫికెట్ పొందారు. ఎన్‌సీసీ రెండో అతిపెద్ద క్యాంప్ అయిన టీఎస్‌సీకు ఎంపికైయ్యారు. ఇటీవలే ఢిల్లీలో ఎన్సీసీ టీఎ స్సీ 2022 ఈవెంట్స్‌లో జరిగిన గద్వాలకు చెందినఅమ్మాయి ఎంపిక కావడంపై ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్లకృష్ణమెహన్‌రెడ్డి శాల్వా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ నరహరిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు భగీరథవంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ అధినేత్రి మాయావతి జన్మదినం సందర్భంగా ముగ్గుల పోటీలు



**తిమ్మాజీపేట:** బహుజన సమాజ్ పార్టీ గోరిట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గోరిటలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి కుమార్ జిల్లా ఇన్‌చార్జి అంతటి నాగన్న, జిల్లా కార్యదర్శి బోనాసి రామచంద్రంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్పీ పిలుపు మేరకు, బీఎస్పీ జాతీయ అధినేత్రి మాయావతి జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళాలకు ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజుశిరీష, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రుద్రమదేవి, శ్వేత, వసంత, శ్రీజ, హిమబిందు, సునీత, యమున, లహరి, నిఖిత, మల్లిక, సౌమ్య, బీఎస్పీఅసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, పరుశరామ్, కళ్యాణ్, సురేందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన శీలం ఆనందం అనారోగ్యంతో మృతిచెందడంతో సర్పంచ్ సత్యనారాయణయాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయంతోపాటు 50కిలోల బి య్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ఈశ్వర్, వార్డు మెంబర్లు రాంరెడ్డి, పెద్దనారాయణ, వసంతం వెంకటేష్, పార్టీ కార్యకర్తలు పర్వతాలు, బేజినిభూషయ్య, అనుకలి స్వామి, మాజీ సర్పంచ్ రాముడు, ఏదుట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

నవ తెలంగాణ -వెల్దండ

క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చౌదరిపల్లిలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను చైర్మన్ రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైక్రీడాకా రులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఫౌండేషన్ సహకారంతో క్రీడాపోటీలు కనుల పండువగ కొనసాగుతున్నయని అన్నారు. విద్య వైద్యం ఉపాధితోపాటు యువతకు అన్ని విధాలుగా ముందుకు తీసుకురావడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని విద్యార్థులు క్రీడలతోపాటు చదువులలో రాణించాలని సూచించారు. అంతకుముందుకు రాఘవేందర్ రెడ్డిని క్రీడాకారులు శాల్వాతో సన్మా నించారు కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.



# ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ- నర్వ

మండల పరిధిలోని లంకాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, మాజీ అధికార ప్రతినిధి రాజుల ఆశిరెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీసంచెన్నయ్య ప్రతి సంవత్సరం యువకులను ఎంతో ఉత్సాహపరుస్తూ పోటీలను నిర్వహించడం సంతోషమన్నారు. యువకులకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, యువకులతో కబడ్డీ ఆడి ఆటలను ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 55 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డుసభ్యులు, కాంగ్రెస్ మండల, గ్రామనాయకులు పాల్గొన్నారు.

